జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం, 26, జూన్ 2024 | 7 పేజీలు

## గ్రామ పంచాయతి అధికారులు సమన్వయంతో పనిచేయాలి



2లో..

# విద్య వ్యాపారం చేస్తున్న ప్రైవేటు కార్పొరేట్ యాజమాన్యాలు





- కార్పొరేట్ పాఠశాలలతో ఫీజుల తో పోటీ పడుతున్న ప్రైవేట్ పాఠశాలలు
- ప్రైవేట్ పాఠశాలల విద్యకు పేద, మధ్యతరగతి కుటుంబాలు చిన్నాభిన్నం
- మితిమీరిన వసూళ్లు.. నిబంధనలకు చెదలు
- ఇష్టరీతిలో పుస్తకాల అమ్మకాలు
-పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

**కోరుట్ల జూన్ 25 (ప్రజాజ్యోతి)**
తమ పిల్లలని ఉన్నతమైన నాణ్యమైన చదువులను చదివించాలని తల్లిదండ్రుల కార్పొరేట్ మోజు ప్రైవేట్ విద్యా సంస్థలకు కాసుల వసూళ్లకు అవకాశంగా మారింది. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అక్రమ వసూళ్లకు తెర లేపుతున్నాయి ప్రైవేట్ పాఠశాలలు. పట్టణాల్లో చదవాలంటే హాస్టలు వసతి కూడా వారికి అవసరమవుతుంది. దీంతో స్కూలు, హాస్టల్ పేరుతో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు, ఆ తర్వాత విద్యార్థులకు పాఠశాలను బట్టి రూ.60 వేల నుంచి సుమారు లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ఫీజులు తాము తక్కువ కాదంటూ కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ఇదే సంప్రదాయానికి దిగాయి. సాధారణ చదువులతో ఐఐటీ ఫౌండేషన్ అంటూ మరి కొంత నొక్కుతున్నాయి.

2లో..

## మంత్రి పొన్నం ప్రభాకర్ టార్గెట్‌గా
# బూడిద లొల్లి

2లో..



**జమ్మికుంట, జూన్25( ప్రజా జ్యోతి):** హుజరాబాద్ నియోజకవర్గం లో కొన్ని రోజులుగా కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకుల మధ్య సవాల్ ప్రతి సవాల్‌లు కొనసాగుతున్నాయి.

- కాంగ్రెస్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి సహకరిస్తున్నది ఎవరు.?
- కాంగ్రెస్ లోకి కౌశిక్ రెడ్డి వెళ్తున్నాడా.?
- కొన్ని రోజులుగా హుజురాబాద్ లో రచ్చకెక్కుతున్న బూడిద రాజకీయం
- పొన్నం వర్సెస్ పాడి మధ్యలో నలుగుతున్న ఇరు పార్టీల నాయకులు
- సవాల్ ప్రతి సవాల్‌లతో వేడెక్కిన హుజురాబాద్ రాజకీయం
- ఇద్దరు నేతల హౌస్ అరెస్ట్ పోలీసులు లాటిఛార్జితో కాంగ్రెస్ కార్యకర్తలకు గాయాలు

# మెట్టు దిగని జీవన్ రెడ్డి



5లో..

పార్టీ ఫిరాయింపులపై మండిపడ్డ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి
డిప్యూటీ సీఎం, మంత్రి విప్ లు జరిపిన చర్చలు విఫలం...
దీపదాస్ మున్సీ, కే సి వేణుగోపాల్ ఫోన్...
మంత్రి పదవి ఆఫర్ చేశారంటూ ప్రచారం..!
సీఎం వస్తే గాని తేలని జగిత్యాల పంచాయితి

# విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేటు కార్పొరేట్ యజమాన్యాలు

మొదటి పేజీ తరువాయి


కార్పొరేట్ విద్యా సంస్థలకు ఫీజులు తాము తక్కువ కాదంటూ కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ఇదే సంప్రదాయానికి దిగాయి. సాధారణ చదువులతో ఐఐటీ ఫౌండేషన్ అంటూ మరి కొంత నొక్కుతున్నాయి. దీంతో విద్యార్థులను స్కూళ్లలో చేర్పించేందుకు వచ్చి వెనక్కి వెళ్ళలేక చేర్పించే సాహసం చేయలేక తలిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు.

**ప్రభుత్వాలే మారుతున్నాయి విద్యాసంస్థలు మారడం లేదు...** తెలంగాణలో ప్రభుత్వం మారింది మాకు మంచి రోజులు వచ్చాయి అంటూ కలలు కన్నా విద్యార్థుల తల్లిదండ్రుల ఆశలు ఆశలు లాగానే మిగిలిపోయాయి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు అడ్డగోలు దోపిడీతో మధ్యతరగతి సామాన్య కుటుంబాలు దోపిడికి గురవుతున్నారు. కోరుట్ల మండలంలోని ఆయా పాఠశాలల్లో విద్యాని కొనలేక ఒత్తిడి తట్టుకోలేక విద్యార్థులు ప్రాణాలు గాలిలో కలుసుకోబోతున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోలేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం కొత్తగా రావచ్చు కానీ అధికారుల పాతవారే కదా సూటిగా నిలదీస్తున్నారు.ఈ విద్య దోపిడి విద్యార్థుల నిండు ప్రాణాలు బలి తీసుకోక ముందే ప్రభుత్వం స్పందించాలని వేడుకుంటున్నారు.

**నియంత్రణ ఏది?**

ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రణను పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఫీజులు ఏ క్లాస్ కు ఎంత తీసుకుంటారు అన్నది నోటీసు బోర్డులో నమోదు చేయాలి. కానీ విద్యార్థి సంఘాలు పదే పదే చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు .ఫీజులు వసూలుతోపాటు పుస్తకాల పేరుతో మరి కొంత లాగుతున్నారు. ఇలా రకరకాల పేర్లతో కార్పొరేట్ పై తలిదండ్రుల ఆశన్నే కాసుల రూపంలో మార్చుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా లేక ప్రైవేటు మామూళ్ల మత్తులోనే మునుగుతారో వేచి చూడాలి.

**నిబంధనలకు నీళ్ళు...** ప్రైవేటు పాఠశాలలు జిల్లాలో ఒకటి, రెండు చోట్ల మినహా నిబంధనల ప్రకారం నడవడం లేదు. పాఠశాలలకు మైదానాలు ఉండవు, రిజిస్ట్రేషన్ కోసం ఎక్కడో మైదానం చూపిస్తారు. అది ఎక్కడుందో విద్యార్థులకు ఎప్పటికీ తెలిసే పరిస్థితి ఉండదు. రోడ్డు పక్కనే విద్యా సంస్థలు నడుపుతూ విద్యార్థులను శబ్ద కాలుష్యానికి గురి చేస్తున్నారు. చాలా స్కూళ్లలో ఫైర్ సేఫ్టీ కూడా ఉండడం లేదు. ఉన్నా నామమాత్రమే. పాఠశాలలే కాదు హాస్టల్లో కూడా సరైన వస్తువులు లేకుండా నిర్వహిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.



**పుస్తకాలు యూనిఫామ్ ల పేరుతో దోపిడీ...** ఆయా పాఠశాలల విద్యార్థుల నుంచి ప్రభుత్వ నిబంధనకు విరుద్ధంగా పుస్తకాలను ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ రేట్లతో విక్రయిస్తున్నారు. కార్పొరే ప్రైవేట్ పాఠశాలలు, అడ్డగోలుగా వేలాది రూపాయలు వసూళ్లు చేయటం పట్ల విద్యార్థుల తల్లితండ్రులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పలువురు తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లారు. పుస్తకాల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు చెప్పడంతో తల్లితండ్రులు అందుకు ఇష్టపడలేదని తెలిసింది. తమ పిల్లలకు చదువులు చెప్పకుండా ఇబ్బందులు పెడతారనే ఉద్దేశంతో ఫిర్యాదులు ఇవ్వడం లేదు. ఈ విషయంపై విద్యాశాఖ అధి కారులను ప్రజాజ్యోతి వివరణ కోరగా.. పుస్తకాల పేరుతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం వేలాది రూపాయలు వసూళ్లు చేస్తున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. అయినప్పటికీ విచారించి అధిక మొత్తంలో వసూళ్లు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ టార్గెట్‌గా బూడిద లొల్లి

మొదటి పేజీ తరువాయి

ఎన్టిపిసి నుండి రవాణా అవుతున్న ఫ్లై యాష్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డాడని హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపణలు చేస్తూ మంత్రిపై రోజుకు రకంగా మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి పొన్నంపై ఆరోపణలు చేస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆధారాలు ఉంటే చూపించాలని అనవసరమైన రాద్ధాంతం చేస్తే ప్రజా క్షేత్రంలో పరువు తీస్తామంటూ కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి కౌశిక్ రెడ్డికి గట్టి కౌంటర్లు ఇస్తున్నారు. ఇప్పటి వరకు సవాళ్లు ప్రతి సవాళ్లు చేసుకుంటున్నారు..సోమవారం హైదరాబాదులో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మీడియా సమావేశంలో పొన్నం ప్రభాకర్ కి సవాల్ విసిరారు. కరీంనగర్ అపోలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం 11 గంటలకు ఫ్లై యాష్ లో కోట్ల రూపాయల అవినీతి చేయలేదని ప్రమాణ చేయాలని సవాల్ విసిరగా స్పందించిన కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ మీ సవాలను నేను స్వీకరిస్తున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని లక్షల రూపాయలు సామాన్య ప్రజల దగ్గర తీసుకొని నువ్వు చేసింది మోసం కాదా అని ప్రశ్నించారు..వొడితల ప్రణవ్ సాక్షాదారాలతో సహా నిరూపిస్తానని మంగళవారం రోజు హుజరాబాద్ మండలంలోని చెల్పూర్ ఆంజనేయస్వామి ఆలయం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రమాణం చేయాలని ప్రణవ్ సవాల్ విసిరారు... దీనితో ప్రణవ్ సవాళ్ నేను స్వీకరిస్తున్నాను మంగళవారం ఉదయం 11 గంటలకు చెల్పూర్ ఆలయానికి వస్తున్నాను అని ఎమ్మెల్యే తెలపగా నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మంగళవారం ఉదయం నుండి నియోజకవర్గంలో ఏం జరుగుతుందోనని కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీల మధ్య జరుగుతున్న ఈ వ్యవహారం ఎక్కడికి దారితీస్తుందో అని ఇరువర్గాల కార్యకర్తలు నాయకులతో పాటు ఇటు పోలీసు యంత్రాంగం కూడా కాస్త ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం నుండి అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులను పోలీసు ఎక్కడికక్కడ అరెస్టు చేసి స్టేషన్ కి తరలించారు... ఆంజనేయ స్వామి ఆలయం వద్ద కాంగ్రెస్ నాయకులకు పోలీసులకు మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడి లాటిచార్జ్ కు దారితీసింది. ఈ లాఠీచార్జిలో ఇద్దరు కాంగ్రెస్ కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి.హుజరాబాద్ మండలం సింగాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ వోడితల ప్రణవ్ ను పోలీసులు హౌస్ అరెస్టు చేయగా వీణవంక మండల కేంద్రంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.



**● ఎమ్మెల్యే పాడి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నాడా.?**

**హుజురాబాద్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నాడా.?**

ఒకటికి పది సార్లు ఒక వ్యక్తిని దొంగ అంటే అది నిజమైనట్టు పదేపదే చెప్పిందే చెబుతూ నానా రభస చేస్తున్న కౌశిక్ రెడ్డి త్వరలో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నాడు అనేది నియోజకవర్గంలో జోరుగా చర్చ జరుగుతుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ ను టార్గెట్ చేస్తూ పదేపదే రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన కౌశిక్ రెడ్డి పార్టీలోకి తీసుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదని ఒక ఆలోచనతో ఇదంతా కాంగ్రెస్ నాయకులు చేపిస్తున్నారనేది ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. కౌశిక్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తే ఏ గొడవ ఉండదని అంతా సర్దుకుపోతుందని కౌశిక్ రెడ్డి రాకను వ్యతిరేకిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జిల్లా అధ్యక్షుడు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ లను ఒప్పించే ప్రయత్నం చేయవచ్చు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇదంతా వెనక ఉండి కౌశిక్ రెడ్డి చేత ఈ విధంగా చేపిస్తున్నారని స్థానికంగా ప్రజలు,రాజకీయాలు నాయకులు చర్చించుకుంటున్నారు...ప్రజలు ఓట్లేస్తే గెలిచిన కౌశిక్ రెడ్డి అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం పొన్నంపై విమర్శలతోనే తన రాజకీయాన్ని కొనసాగిస్తున్నారని ఇదంతా కూడా కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడానికి కౌశిక్ రెడ్డి ఆడుతున్న డ్రామా అని కొంతమంది రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అధికార దర్పం లేకుండా కౌశిక్ రెడ్డి ఉండలేడని ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ తనకు పవర్ లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడానికి కొంతమంది వ్యతిరేకిస్తుండడంతో ఈ రకంగా ఎత్తుగడలు వేసి కాంగ్రెస్ పార్టీకి తలనొప్పి వచ్చే విధంగా ప్రవర్తిస్తున్నాడని అప్పుడే వాళ్ళే స్వయంగా పార్టీలోకి తీసుకుంటారని ఆలోచనతో ఇదంతా చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు జోరుగా చర్చించు కుంటున్నారు.

# గ్రామ పంచాయతి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**హరిత హారంలో భాగంగా నర్సరీ మొక్కల పరిశీలన**

**మున్సిపాలిటీలో డ్రైనేజి వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచాలి**

**కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ**

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**జగిత్యాల ప్రతినిధి : జూన్ 25 ( ప్రజాజ్యోతి ):**

గ్రామ పంచాయతి అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట, పైడి మదుగు, కోరుట్ల పట్టణంలో గ్రామ పంచాయతీలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీలలో రికార్డుల నమోదు సరిగా ఉన్నాయా లేదా అని రికార్డులను పరిశీలించారు. గ్రామాలలో మురుగు నీరు నిల్వ ఉండకుండా శానిటేషన్ ఎప్పటికప్పుడు చేస్తున్నారా అని, మిషన్ భగీరథ నీరు ఇంటింటికీ సరఫరా అవుతున్నాయా లేదా అని సర్వే ద్వారా తెలుసుకుంటున్నారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హరిత హారంలో భాగంగా నర్సరీ మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. మొక్కలకు నీరు పోసి సంరక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మాదాపూర్ లో విఘ్నేశ్వర రైస్ మిల్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. కోరుట్ల పట్టణంలోని సివిల్ సప్లై ఆధ్వర్యలో ఉన్న మండల స్థాయి గోదాంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదే విధంగా కోరుట్ల మున్సిపాలిటీలో డ్రైనేజి వ్యవస్థను, చెరువులను కలెక్టర్ పరిశీలించారు. ప్రకాశం రోడ్డులో గల ముంపు ప్రాంతాలలో గల కంచెర కుంట చెరువును కలెక్టర్ పరిశీలించారు. వర్షాకాలంను దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు ఉండకుండా, ఇండ్లలోకి నీరు వెళ్ళకుండా నీటిని దారి మళ్లించి పెద్ద డ్రైనేజిని నిర్మించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు సరైన వసతులు, మందులు అందుబాటులో ఉన్నాయా, సిబ్బంది పేషెంట్లకు అందుబాటులో ఉంటున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మించిన డయాలసిస్ సెంటర్ ను, నిర్మాణంలో ఉన్న హాస్పిటల్ కొత్త బిల్డింగ్ ను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట సంపత్ రావు, కోరుట్ల ఆర్. డి. ఓ. ఆనంద్ కుమార్, సివిల్ సప్లై సంబంధిత అధికారులు, ఎమ్మార్వో, ఎంపీడీఓ, మున్సిపాలిటీ సిబ్బంది, వివిధ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా పాఠశాలలకు విద్యార్థుల ఎంపిక పోటీలు





● మండల విద్యాధికారి శ్రీనివాస్

**జమ్మికుంట, జూన్25( ప్రజా జ్యోతి):** క్రీడా పాఠశాలల్లో 2024-25 ప్రవేశం కోసం విద్యార్థుల ఎంపిక పరీక్ష 4వ తరగతి విద్యార్థులకు జమ్మికుంట పట్టణంలోని బాలుర పాఠశాలలో పోటీలు నిర్వహించినట్లు మండల విద్యాధికారి వీడుపు శ్రీనివాస్ తెలిపారు.. ఎంపిక పోటీలకు ఆరుగురు బాలురు నలుగురు బాలికలు పాల్గొన్నట్లు తెలిపారు వారికి ఏడు రకాల టెస్టులను నిర్వహించామని అన్నారు..ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులు ఈ క్రీడా పాఠశాలలో ఎంపిక కాబడినట్లయితే భవిష్యత్తులో చదువుతోపాటు క్రీడలలో రాణించినట్లయితే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా చదువుతోపాటు ప్రతి విద్యార్థికి కూడా శారీరక దృఢత్వానికి మంచి ఆరోగ్యానికి క్రీడలు అవసరము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల సదానందం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సారంగం, ఉపాధ్యాయులు కరుణాకర్, మండల క్రీడల కో కన్వీనర్ వి.శ్రీలత , వ్యాయామ ఫిజికల్ డైరెక్టర్లు ప్రేమలత ,శ్రీనివాస్ రేణుక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలపై పోలీసుల మెరుపు దాడి





● కార్యకర్తలపై విరిగిన పోలీస్ లాఠీ

● లాండ్ ఆర్డర్ లో తగ్గేదే లేదన్న పోలీస్ అధికారులు

**జమ్మికుంట, జూన్25(ప్రజా జ్యోతి):** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఆరోపణలు చేసిన నేపథ్యంలో కౌశిక్ రెడ్డి పై ప్రత్యారోపణలు చేస్తూ చెల్పూర్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రమాణం చేయాలని కోరుతూ మంగళవారం 11 గంటలకు నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ ఛాలెంజ్ విసిరిన విషయం విదితమే.ఈ ఛాలెంజ్ పై స్పందించిన కౌశిక్ రెడ్డి రావడానికి సుముఖత వ్యక్తం చేయగా పోలీసులు ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఇరు పార్టీల నాయకులను హౌస్ అరెస్ట్ చేసి ఇంట్లో నుంచి రాకుండా చేశారు.హుజురాబాద్ మండలం చెల్పూర్ హనుమాన్ ఆలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు నువ్వా నేనా అన్నట్లు సవాల్లు విసురుకున్నారు. దీంతో రంగంలోని దిగిన పోలీసులు చెల్పూర్ లో 144 సెక్షన్ అమలు చేశారు. అయినప్పటికి కాంగ్రెస్ కార్యకర్తల పై లాఠీ విరిగింది. ఈ దశలో కొంత మంది కాంగ్రెస్ కార్యకర్తలు మూకుమ్మడిగా చెల్పూర్ హనుమాన్ టెంపుల్ వైపు నినాదాలు చేసుకుంటూ.. వస్తుండగా పోలీసులు వారిని రావద్దని హెచ్చరించారు. అయినా పోలీస్ మాటలు బేఖాతరు చేసి రావడంతో పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. ఈ దాడిలో ఇద్దరు కాంగ్రెస్ కార్య కర్తలు సజ్జు, బుర్ర కుమార్ లకు గాయాలు అయ్యాయి. అనంతరం గుడి వద్ద ఎవరు లేకుండా పోలీస్ లు చెదర గొట్టారు. ఈ బందోబస్తులో ఏసిపి శ్రీనివాస్ జీ, సీఐ బొల్లం రమేష్, జమ్మికుంట పట్టణ సీఐ వరంగంటి రవి, జమ్మికుంట ఎస్సై రాజేష్ తదితరులు పాల్గొన్నారు...

# సంఘటన జరిగిన మూడో రోజుకు విచారణ

## అటవీ చట్టాలను పాటించని శాఖ అధికారులు

## ప్రజా జ్యోతి వరస కథనాలతో అధికారులలో చలనం

**కోనరావుపేట జూన్ 25 (ప్రజాజ్యోతి):** ప్రజా జ్యోతి వరస కథనాలతో అధికారులలో చలనం మొదలైంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం శివంగాలపల్లి గ్రామంలో గత మూడు రోజులు క్రితం అనగా అదివారం కుక్కల దాడిలో మనుబోతు మృతి చెందింది. అలా మృతి చెందిన వన్యప్రాణిని అటవీశాఖ చట్టాలను అనుసరించి ఫారెస్ట్ రేంజ్ అధికారి, ప్రభుత్వ వెటర్నటి డాక్టర్ తో పోస్టుమార్టం నిర్వహించి పంచనామా చేయాలి.కానీ కొందరు ఫారెస్ట్ ఉన్నతాధికారులు అటవీ చట్టాలను పాటించకుండా వారి ఇష్టానుసారంగా మృతి చెందిన వన్యప్రాణిని తూతూ మంత్రంగా ఖననం చేసి చేతులు దులుపుకున్నారు. అలా అలా ఖననం చేసిన మనుబోతు కళేబరాన్ని కుక్కలు పీక్కు తినగా, అట్టి వార్తను కూడా ప్రజా జ్యోతి దినపత్రికలో అధికారుల పనితీరుకు మనుబోతు ఖలేభరమే నిదర్శనమని ప్రచురించగా అట్టి కథనానికి స్పందించిన ఫారెస్ట్ రేంజ్ అధికారి జంతువు చనిపోయిన మూడో రోజుకు మంగళవారం దానిని కాల్చివేసిన ప్రదేశానికి చేరుకొని విచారణ చేపట్టారు. అడవిలో ఒక వన్యప్రాణి చనిపోతే ఉన్నతాధికారి పంచినామా చేసి ఖననం పూర్తిగా జరిగే వరకు దగ్గరుండి చూసుకోవాలి. కానీ అందుకు విరుద్ధంగా వార్త పత్రికల్లో వచ్చిన కథనాలను చూసి మూడో రోజుకు విచారణకు వచ్చిన అధికారులపై గ్రామస్తులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం.. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఇదే విషయమై సిరిసిల్ల ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాసరావు విచారణ కోరగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవడం కోరాకు విచారణ చేపట్టామని, త్వరలోనే ఉన్నతాధికారులకు నివేదికను సమర్పిస్తామని తెలిపారు.



# మెట్టు దిగని జీవన్ రెడ్డి

## పార్టీ ఫిరాయింపులపై మండిపడ్డ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

## డిప్యూటీ సీఎం, మంత్రి విప్ లు జరిపిన చర్చలు విఫలం...

## దీపదాస్ మున్షీ, కే సి వేణుగోపాల్ ఫోన్...

## మంత్రి పదవి ఆఫర్ చేశారంటూ ప్రచారం..!

## సీఎం వస్తే గాని తేలని జగిత్యాల పంచాయితి



**జగిత్యాల ప్రతినిధి : జూన్ 25 ( ప్రజాజ్యోతి ) :** జగిత్యాల రాజకీయాలు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు చేరి ఒక్కసారిగా హీటెక్కాయి. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కాంగ్రెస్‌లో చేరడాన్ని మాజీమంత్రి, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ససేమిరా ఒప్పుకోవడం లేదు. పార్టీ ఫిరాయింపులపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మండిపడుతున్నారు. పార్టీలో తానో.. అతనో.. అనే విధంగా వ్యవహారం వేడెక్కింది.సీనియర్ నేత జీవన్ రెడ్డి కి సమాచారం ఇవ్వకుండానే బిఆర్ఎస్ కు చెందిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడాన్ని జీవన్ రెడ్డితోపాటు కార్యకర్తలు నాయకులు అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం జగిత్యాల కు మంత్రి శ్రీధర్ బాబు బుజ్జగింపులకు ప్రయత్నించారు. అయినా కూడా జీవన్ రెడ్డి వెనక్కి తగ్గలేదు. తాజాగా ఎమ్మెల్సీ పదవికి జీవన్ రెడ్డి రాజీనామా చేయాలని కీలక నిర్ణయం తీసుకుని జగిత్యాల నియోజకవర్గంతో పాటు నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తలు హైదరాబాద్ రావాలని సమాచారం ఇవ్వగా పెద్ద సంఖ్యలో బేగంపేట లోని జీవన్ రెడ్డి నివాసానికి తరలివచ్చారు. జీవన్ రెడ్డి అంశాన్ని చక్కదిద్ది ఆయనను బుజ్జగించడానికి డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ విప్ లైన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అది శ్రీనివాస్ లు హైదరాబాద్ బేగంపేట లోని జీవన్ రెడ్డి నివాసానికి చేరుకుని 2గంటల పాటు చర్చించిన అవి విఫలమయ్యాయి. పార్టీలో సముచిత స్థానం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డి ని వధులుకోదని ఉప ముఖ్యమంత్రి చెప్పిన ఎమ్మెల్సీ మెట్టు దిగలేదు. కార్యకర్తలతో కలిసి అసెంబ్లీకి వెళ్లి శాసన మండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డికి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. అయితే మండలి చైర్మన్ నల్గొండ జిల్లా పర్యటనలో ఉన్నారని, అసెంబ్లీ కార్యదర్శి సైతం అందుబాటులో లేకపోవడం మూలంగా రాజీనామా సమర్పించలేకపోయారు. నేపథ్యంలోనే కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ కార్యదర్శి కే సి వేణుగోపాల్ లు జీవన్ రెడ్డి కి ఫోన్ చేశారని తొందరపడొద్దని పార్టీలో సముచిత గౌరవం కల్పిస్తామని పేర్కొన్నట్లు తెలిసింది. పార్టీ కోసం ఇంతకాలం కష్టపడి పనిచేశానని.. కార్యకర్తల మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత తనపై ఉందని జీవన్ రెడ్డి ఏఐసీసీ నేతలకు చెప్పినట్లు సమాచారం. కేసి వేణుగోపాల్ జీవన్ రెడ్డి కి మంత్రి పదవి ఆఫర్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్న నేపథ్యంలో ఆయన హైదరాబాద్ తిరిగి రాగానే జీవన్ రెడ్డి దగ్గరికితానే స్వయంగా వెళ్లి మాట్లాడి పెద్దాయనకు గౌరవప్రదమైన పదవి అప్పజెప్పే అవకాశాలున్నాయని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించవద్దని,అలా చేస్తే సభ్యత్వాలను రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సమయంలో పాంచ్ న్యాయ్ లో పెట్టిందని అయితే ముఖ్యమంత్రి కావాలనే దీన్ని ఉల్లంఘించి రాష్ట్రంలో ఇతర పార్టీల ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్నారని సీఎం నిర్ణయాన్ని జీవన్ రెడ్డి తప్పు పట్టారు. సీఎం వస్తే గాని జగిత్యాల పంచాయితీ తెగేలా కనిపించడంలేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్సీ ఈనేపథ్యపం లోనే జీవన్ రెడ్డి రాజీనామా చేసే యోచనను విరమించికోనట్లు తెలిసింది.

# ఆధారాలు లేకుండా మంత్రిపై విమర్శలు చేస్తున్న కౌశిక్ రెడ్డి



- దేవుడిపై ప్రమాణం చేసి అబద్ధాలు ఆడడం సిగ్గుచేటు.
- నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తానని లక్షలు వసూలు చేసిన నైజం కౌశిక్ రెడ్డి ది
- విలేకరులతో వొడితల ప్రణవ్

**జమ్మికుంట, జూన్ 25 (ప్రజా జ్యోతి ) :**

హుజురాబాద్ ఎమ్మెల్యే దేవుడిపై ఒట్టేసి కూడా అబద్ధాలు ఆడడం సిగ్గుచేటని తన ఉనికిని కాపాడుకోవడం కోసం దేవుడిని కూడా వదిలిపెట్టడం లేదని తన మనస్సాక్షిని చంపుకొని అబద్ధాలు ఆడు తున్నాడని ఎమ్మెల్యే పై విరుచుకుపడ్డ హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్. మంగళవారం సింగాపుర్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, మంత్రి పొన్నం ప్రభాకర్ కు సవాల్ విసిరిన కౌశిక్ రెడ్డికి మేము మీకు దమ్ముంటే ఆధారాలతో సహా చెల్పూరు ఆంజనేయస్వామి ఆలయానికి రావాలని సవాల్ చేశామని ఆయన తెలిపారు. మా సవాల్ ను స్వీకరించి వస్తానని చెప్పిన ఎమ్మెల్యే ఆంజనేయ స్వామి ఆలయానికి రాలేదని తన ఇంటి వద్ద పబ్లిసిటీ కోసం స్నానం చేసి దేవుడి ఫోటో మీద ప్రమాణం చేయడం విచిత్రంగా ఉందని ఆయన అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఊపిస్తానని లక్షలాది రూపాయలు వసూలు చేసి బాధితులు డబ్బులు అడుగుతే కేసులు పెట్టించి జైలుకు పంపించిన చరిత్ర కౌశిక్ రెడ్డి ది అని ఆయన అన్నారు. ఎమ్మెల్యేగా గెలిస్తే అభివృద్ధి చేస్తానని మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి ఎమ్మెల్యేగా గెలిచిన కౌశిక్ రెడ్డి రాష్ట్రంలో అధికారంలోకి తమ పార్టీ లేకపోవడంతో అధికార దర్పం లేకపోవడంతో ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ ను టార్గెట్ చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు. అధికారం లేకుంటే ఒకలాగా అధికారం ఉంటే మరోలాగా ఉండడం కౌశిక్ రెడ్డికి అలవాటే అని ఎమ్మెల్యేగా గెలిచినప్పటినుండి ఇప్పటివరకు నియోజకవర్గానికి ఆయన చేసింది ఏమీ లేదని 1000 కోట్లు తీసుకువస్తానని చెప్పి వంద రూపాయల మొరం కూడా పోయ లేని పరిస్థితుల్లో కౌశిక్ రెడ్డి ఉన్నాడని ప్రణవ్ అన్నారు. కౌశిక్ రెడ్డికి మొదటి నుండి చిల్లర ఆరోపణలు చేయడం దిగజారుడు బ్లాక్ మెయిల్ రాజకీయం చేయడం ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం ఆయనకు అలవాటని ఆయన అన్నారు. ఆధారాలు లేకుండా కాంగ్రెస్ నాయకులపై మంత్రిపై ఆరోపణలు చేస్తే ఇకపై చట్టం తన పని తను చేసుకు పోతుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. తప్పుడు ఆరోపణలు చేసినప్పుడు వాటిపై సాక్షాలు ఉండాలని ఆ సాక్షాలు ఎక్కడ ఉన్నాయో చూపెట్టాలని ఆయన అన్నారు. మా దగ్గర నువ్వు చేసిన తప్పుడు పనులకు ఆధారాలు ఉన్నాయని ఉద్యోగాల కోసం నువ్వు డబ్బులు తీసుకున్న బాధితులు



చెల్పూర్ ఆలయంలో తడి బట్టలతో కొబ్బరికాయలు కొట్టి ప్రమాణం చేశారని ఆధారాలు మీడియాకు చూపించారు. అలాగే ఆధారాలను మీడియా ముందు పెట్టాలని ఫ్లై యాష్ విషయంలో గతంలోనే నీకు సమాధానం చెప్పామని ఇకపై ఆ విషయంలో మాట్లాడడానికి ఏమీ లేదని ఆయన అన్నారు. ఓవర్ లోడ్ పేరుతో ఓవర్ యాక్షన్ చేస్తే సహించేది లేదని నీకు ప్రజలపై ప్రేమ ఉంటే అభివృద్ధి కొరకు ప్రభుత్వానికి సూచనలు చేయాలని మంచి సలహాలు ఇస్తే తప్పకుండా స్వీకరిస్తామని ఆయన అన్నారు. నువ్వు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆరు నెలల్లో ఒక్క మంచి పని అయినా చేసినవా ప్రజలకు తెలపాలని ఆయన అన్నారు. మేము మా ప్రభుత్వం నిజాలే మాట్లాడతాం చెప్పేదే చేస్తాం చేసేదే చెబుతామని ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమని ఇకపై బురద జల్లుడు రాజకీయాలు మానుకోవాలని అభివృద్ధి పై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, కొల్లూరి కిరణ్, సొల్లు బాబు, పూదరి రేణుక శివకుమార్ గౌడ్, పొన్నగంటి మల్లయ్య, వేముల పుష్పలత, దేశిని కోటి, మిడిదొడ్డి రాజు, ఇంగిలే రామారావు, ఎండి సాహెబ్ హుస్సేన్, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు దిడ్డి రామ్మోహన్, శ్రీపతి నరేష్ గౌడ్, బొంగోని వీరన్న గౌడ్ ,నియోజకవర్గంలోని పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని వీణవంక హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

**ప్రణవ్ సవాల్ ను స్వీకరించి ప్రమాణానికి సిద్ధమైన ఎమ్మెల్యే**

**ఇంట్లోనే తడి బట్టలతో దేవుడిపై ప్రమాణం చేసిన ఎమ్మెల్యే**




**జమ్మికుంట, జూన్ 25 (ప్రజా జ్యోతి ) :**

హుజురాబాద్ నియోజకవర్గం లో నువ్వా నేనా అని కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల మధ్య రగులుతున్న బూడిద పంచాయతీ మంగళవారం ఉద్రిక్తంగా మారింది. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సోమవారం హైదరాబాద్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి బుధవారం కరీంనగర్ అపోలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఫ్లై యాష్ లో కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించలేదని ప్రమాణం చేయాలని సవాల్ చేసిన సంగతి విధితమే...దీనిపై స్పందించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అనవసరమైన ఆరోపణలతో మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శించడం కాదు నీకు చాతనైతే ఆధారాలతో మంగళవారం హుజరాబాద్ మండలంలోని చెల్పూరు ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చి ఆధారాలు చూపించాలని లేనిచో ఆంజనేయ స్వామి సాక్షిగా ప్రమాణం చేయాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి



హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ ప్రతి సవాల్ విసిరారని ఆ సవాల్ ను స్వీకరిస్తూ మంగళవారం రోజున చెల్పూర్ ఆంజనేయస్వామి ఆలయం వద్దకు పోవడానికి సిద్ధమవుతున్న సమయంలో పోలీసులు వచ్చి వీణవంక తన నివాసంలోనే హౌస్ అరెస్టు చేయడం దారుణమని కౌశిక్ రెడ్డి అన్నారు. కావాలని కాంగ్రెస్ నాయకులు భయపడి వారి అవినీతి బయటపడుతుందని పోలీసులను అడ్డుపెట్టుకొని తనను హౌస్ అరెస్టు చేయించారని, పోలీసు బందోబస్తు తో తీసుకొని ఆలయానికి వచ్చే విధంగా చేయాలని ఆయన కోరారు. అవసరమైతే నేను ఒంటరిగానే వచ్చి ప్రమాణం చేస్తాను మీరు ఎంతమంది వచ్చినా పర్వాలేదు అంటూ కౌశిక్ రెడ్డి మాట్లాడారు. చివరకు పోలీసులు అడ్డు చెప్పడంతో తన ఇంట్లోనే



మీడియా అధికారులు కార్యకర్తల సాక్షిగా తడి బట్టలతో స్నానం చేసి ఆంజనేయ స్వామి చిత్ర పటంపై ప్రమాణం చేసి నేను ఎలాంటి అక్రమాలు చేయలేదని ఆయన ప్రమాణం చేశారు. ఇప్పటికైనా బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ అపోలో వెంకటేశ్వర స్వామి ఆలయానికి రావాలని నువ్వు ఒక్కడివే రా నేను ఒక్కడినే వస్తాను ఇద్దరం కలిసి ప్రమాణం చేద్దాం అంటూ ఆయన పొన్నంకు సవాల్ విసిరారు. మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు నియోజకవర్గంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.



కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
ఎల్లారెడ్డిపేట సీహెచ్ సీ తనిఖీ

# అందుబాటులో ఉండాలి.. సేవలందించాలి

**రాజన్న సిరిసిల్ల (ప్రజా జ్యోతి):**

వైద్యులు అందుబాటులో ఉండాలని, రోగులకు సేవలందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాహాఆదేశించారు. ఎల్లారెడ్డిపేట పిహెచ్ సీ, రికార్డ్స్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలోని మందులు అందించే గది, రక్త పరీక్షల చేసే ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూం ను, ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న అదనపు బెడ్స్ గదిని పరిశీలించారు. దవాఖాన లో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని, జనరల్ వార్డ్ గది కిటికీలకు మస్కిటో నెట్ ఏర్పాటు చేయించాలని జనరేటర్ వినియోగంలోకి తీసుకురావాలని, ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న అదనపు బెడ్స్ గది పనులను వేగంగా పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకురావాలని సీహెచ్ సీ ఇంచార్జీ డాక్టర్ బాబుకుహాకలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇక్కడ డాక్టర్లు రఘు, ప్రదీప్, సీహెచ్ సీ ఇంఛార్జి డాక్టర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ కేసుపై విచారణ చేపట్టిన గోదావరిఖని ఎ.సి.పి

**ముత్తారం జూన్, 25(ప్రజా జ్యోతి)**

మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన ఇనుముల లక్ష్మయ్య ముత్తారం పోలీస్ స్టేషన్ లో ఇటీవల అదే గ్రామానికి చెందిన గొట్ట ముక్కల సంపత్ రావుపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాడు. దీంతో గోదావరిఖని ఎ.సి.పి మడత రమేష్ మంగళవారం విచారణ చేపట్టారు.గొట్టముక్కుల సంపత్ రావు పారుపల్లి గ్రామ శివారులోని మానేరు దగ్గరలో గల తన 5 గుంటల భూమిని 29 సంవత్సరాల క్రితం గౌడ కులస్తులకు ఎల్లమ్మ గుడి నిర్మాణానికి దానం చేశాడు. దీంతో ఆ భూమిలో గౌడ కులస్తులు ఎల్లమ్మ గుడి నిర్మాణాన్ని చేపట్టారు.ఈ గుడి నిర్మాణంలో భాగంగా తనను గౌడ పెద్ద మనిషి భూషణవేన దేవేందర్ పనికి పంపగా ఈ నెల 21న గుడికి తాను నీళు కొడుతున్న సమయంతో అటుగా వచ్చిన గొట్ట ముక్కల సంపత్ రావు తనను కులం పేరుతో దూషించాడని, బూతులు తిడుతూ కాలికి ఉన్న చెప్పు తనపై విసిరాడని,ఈ సమయంలో తనతో ఎర్ర శ్రీనివాస్ అనే వ్యక్తి అక్కడే ఉన్నాడని, దీనికి అతడే సాక్ష్యమని ఫిర్యాదులో ఇనుముల లక్ష్మయ్య పేర్కొన్నాడు.దీంతో గోదావరిఖని ఎసిపి మడత రమేష్ సాక్షి



తో పాటు పలువురిని విచారించి, వివరాలు నమోదు చేసుకున్నారు.ఎ.సి.పి వెంట మంథని సీఐ ఎన్.వెంకటేశ్వర్లు, ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు,పర్శ శ్రీను,కార్యదర్శి సంతోష్ ఉన్నారు.

# పెండింగ్ ధరణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

## సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ వర్ష





**సుల్తానాబాద్ జూన్ 25 (ప్రజా జ్యోతి)**

రెండు పడక గదుల ఇండ్ల వద్ద లబ్ధిదారులకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని కూనారం రోడ్డు వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సందర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పనుల పురోగతి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కూనారం రోడ్డు వద్ద గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం దాదాపుగా పూర్తయిందని, చివరి దశ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద లబ్ధిదారులకు అవసరమైన మౌళిక వసతుల పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మున్సిపల్ సంప్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించి మున్సిపల్ అధికారులకు అప్పగించాలని కలెక్టర్ తహసీల్దారు ను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయానికి త్రాగునీటి సరఫరా కోసం మిషన్ భగీరథ పైప్ లైన్ వేయాలని, ఈ పనుల ప్రతిపాదనలు రూపొందించి వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ సుల్తానాబాద్ మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ ధరణి దరఖాస్తుల వివరాల గురించి ఆరా తీసిన కలెక్టర్ పెండింగ్ లో ఉన్న టిఎం 33, పిఓబి వివిధ దరఖాస్తులను రెండు రోజులలో పూర్తి చేయాలని అన్నారు. మండలంలో సర్వే కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తు సర్వే వారం రోజుల లోపు పూర్తి చేయాలని కలెక్టర్ సర్వేయర్ ను ఆదేశించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, తహసిల్దార్ రాజ్ కుమార్, మధుసూదన్ రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పి

**జగిత్యాల ప్రతినిధి : జూన్ 25 ( ప్రజాజ్యోతి ) :**


జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ మంగళవారం రోజున ఆకస్మికంగా జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. జగిత్యాల పట్టణ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని ,టౌన్ పరిసరాలు ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. పట్టణ పరిధిలో ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం జరగకుండా చూసుకోవాలని సూచించారు. ప్రస్తుత రోజుల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ మరియు టౌన్ సిబ్బంది అందరూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై పై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. డిఎస్పి రఘు చందర్ , టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్ , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# ఐఎన్టీయూసీ ఉపాధ్యక్ష పదవి నుండి కోట రవీందర్ రెడ్డిని తొలగించాలి

## – దివంగత వార్తా దినపత్రిక విలేకరి, పోన్నం శ్రీకాంత్ మేనమామ వేగోళపు అంజయ్య

**రామగిరి, జూన్ 25 (ప్రజాజ్యోతి) :**



నిజాలను ప్రజలకు తెలియజేసే విధంగా వార్తలను రాసిన ఓ విలేకరి మృతికి కారణమైన వ్యక్తి, నలుగురికి మంచి చేసే ఐఎన్టీయూసీ ఉపాధ్యక్ష పదవిలో కొనసాగరాదని, పదవి నుండి తొలగించాలని దివంగత వార్తా దినపత్రిక విలేకరి పోన్నం శ్రీకాంత్ మేనమామ వేగోళపు అంజయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సెంటనరీకాలనీలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వేగోలపు అంజయ్య మాట్లాడుతూ చిన్న తనంలోనే తల్లిని కోల్పోయిన పొన్నం శ్రీకాంత్ నీ 29 సంవత్సరాలు పెంచి పెద్ద చేశానని, వార్తా దినపత్రికలో విలేకరిగా పనిచేస్తూ ఒక ప్రయోజకుడిగా మారిన శ్రీకాంత్ అత్మహత్యకు పాల్పడి, రైలు పట్టలాపై విగత జీవిగా పడుండడానికి కారణమైన ఆర్జీ–3 ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి ఆ పదవిలో కొనసాగరాదని, ఉపాధ్యక్ష పదవి నుండి వెంటనే తొలగించాలని ఐఎన్టియూసీ సెక్రటరీ జనరల్ ప్రసాద్ ని ఈ సందర్భంగా కోరారు. ఆర్జీ–3 ఏరియా ఐఎన్టియుసి ఉపాధ్యక్షులుగా ఉన్న కోట రవీందర్ రెడ్డి పై తన మేనల్లుడు శ్రీకాంత్ రాసిన వార్తలను పత్రిక ముఖంగా విలేకరుల సమావేశం తో ఖండించాల్సింది పోయి, యూనియన్ పెద్దలతో ఫోన్లు చేయించాడనీ, ఎన్నోమార్లు అందరి ముందు బాహాటంగా దుర్భాషలాడాడని, తన మేనల్లుడు శ్రీకాంత్ రూ.5 లక్షలను డిమాండ్ చేశాడని ఆరోపించిన కోట రవీందర్ రెడ్డి వార్తలు రాయని పెద్ద పత్రికలకు ఎంత ఇచ్చాడో చెప్పాలన్నారు. సూసైడ్ నోట్ లో పేరు రాసి రైలుకు ఎదురుగా నిలబడి ఆత్మహత్యకు పాల్పడే విధంగా శ్రీకాంత్ ని మానసిక క్షోభకు గురిచేసి తన మృతి కారణమైన కోట రవీందర్ రెడ్డి నలుగురికి మేలు చేసే బాధ్యతాయుతమైన వ్యక్తులు ఉండాల్సిన పదవిలో ఉండటం సభ్య సమాజంలో గౌరవించే విదంగా లేదనీ, వెంటనే కోట రవీందర్ రెడ్డినీ పదవి నుండి తొలగించి తన మేనల్లుడి ఆత్మకు శాంతి చేకూరే విధంగా న్యాయం చేయలని కోరారు.

# బంగారు భవిష్యత్తు కొరకు ప్రభుత్వ పాఠశాలకు పంపించండి

**జమ్మికుంట, జూన్ 25 (ప్రజా జ్యోతి)**

జమ్మికుంట మండలం కొత్తపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచారం నిర్వహించి పాఠశాలకు రాని తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలను పాఠశాలకు పంపించమని కోరినారు. ప్రభుత్వము విద్యార్థులకు మధ్యాహ్న భోజనము, ఉచిత రెండు జతల దుస్తులుమరియు ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తుందని నాణ్యమైన విద్యను అందించే ఉపాధ్యాయులు పాఠశాలలో పనిచేస్తున్నారని మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు విన్నవిస్తూ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జరీనా అంజుమా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు రాజేందర్, రమేష్, ఐలయ్య, అవినాష్ మరియు స్వామి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

